ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు విద్యార్థులు

గీసుగొండ, డిసెంబర్ 5 : రాష్ట్ర స్థాయి బేస్ పోటీలకు గ్రేటర్ 15వ డివిజన్ గొర్రెకుంట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. సోమవారం మహబూబాబాద్ జిల్లాలోని ఎన్‌టీఆర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అనూష, రిషి, అభినందన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని మంగళవారం హెచ్ఎం జ్యోతిర్మయి, పీఈటీ రఘువీర్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుల్తాన్, చంద్రశేఖర్, శ్రీనివాస్, అనిత, ప్రణతికుమారి, ప్రభాకర్, దమరి, రాజు, శ్రీదేవి పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలకు ఐనవోలు వాసికి ఆహ్వానం

బరిగెల సందీప్

ఐనవోలు, డిసెంబర్ 5 : ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలకు ఐనవోలువాసికి ఆహ్వానం అందింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలో ఈ నెల 16, 17 తేదీల్లో 30 గంటల పాటు శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు సాహిత్య- కళాఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి తనకు శ్రీశ్రీ కళావేదిక ప్రోగ్రాం కన్వీనర్ జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి ఆహ్వానం పత్రం పంపినట్లు మండల కేంద్రానికి చెందిన బరిగెల సందీప్ తెలిపారు. ఈ మేరకు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

స్విమ్మింగ్‌లో రాంచరణ్ ప్రతిభ

రాంచరణ్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న నిర్వాహకులు

రాయపర్తి, డిసెంబర్ 5 : రాష్ట్ర సిమ్మింగ్ అసోసియేషన్ నేతృత్వంలో హైదరాబాద్‌లోని నిర్వహించిన 8వ రాష్ట్ర శీతాకాల అంతర్ జిల్లాల సిమ్మింగ్ చాంపియన్‌షిప్-2023 పోటీల్లో మండలంలోని కాట్రపల్లి జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాల విద్యార్థి కత్తి రాంచరణ్ పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు పీఈటీ పుట్ట సమ్మయ్య తెలిపారు. 50 మీటర్ల ఈత పోటీలో బ్యాక్ స్ట్రోక్ కేటగిరీ-1లో రజక పతకం సాధించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రాంచరణ్‌తోపాటు పీఈటీ సమ్మయ్యను హెచ్ఎం ఝాన్సీలక్ష్మి, సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, ఎస్ఎంసీ చైర్మన్ గుమ్మడిరాజుల శ్రీనివాస్ అభినందించారు.

'హామీలు నెరవేర్చకపోతే ఉద్యమం తప్పదు'

శాయంపేట, డిసెంబర్ 5 : అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యమం తప్పదని భూపాలపల్లి నియోజకవర్గం ఎంసీపీఐయూ అభ్యర్థి అష్రఫ్ ఉస్మాన్ అన్నారు. మంగళవారం ఆమె మండలంలో విలేకరులతో మాట్లాడుతూ తనకు ఎన్నికల్లో ఓటు వేసిన వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కోసం ఎప్పటికీ ఉద్యమిస్తూనే ఉంటానని తెలిపారు. ఆరు గ్యారెంటీలు, అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని నెరవేర్చాలన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆమె హెచ్చరించారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న జాగృతి నేత అశోక్

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

శాయంపేట, డిసెంబర్ 5 : మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన రాజోజు రాజవీరు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని తెలంగాణ జాగృతి యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ అశోక్ ఆదుకున్నారు. దాతల సాయంతో సమకూర్చిన డబ్బును వారికి అందజేశారు. రాజవీరు అనారోగ్యంతో ఉన్నప్పుడు రూ.35వేలు, ఎన్ఆర్ఐల ద్వారా రూ.47,500 అందించినట్లు తెలిపారు. మంగళవారం మరో రూ.15వేలు అందించినట్లు అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అకాల వర్షం.. అన్నదాతల్లో టెన్షన్

- పూర్తికాని వరి కోతలు
- కొనుగోలు కేంద్రాల్లో తడిచిన ధాన్యం
- తుఫాను నేపథ్యంలో రైతుల ఆందోళన

పరకాల : వ్యవసాయ మార్కెట్ ఆవరణలో తడిచిన వరి ధాన్యం

హనుమకొండ సబర్బన్, డిసెంబర్ 5: తుఫాను అన్నదాతలను ఆందోళనకు గురి చేస్తున్నది. ముఖ్యంగా జిల్లాలోని సగం ప్రాంతంలో వరికోతలు ఇప్పటికే పూర్తి కాగా, మిగిలిన ప్రాంతాల్లో ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, హసన్‌పర్తి, కమలాపూర్, ఐనవోలు, ధర్మసాగర్, వేలేరు మండలాల్లో ఇప్పటికే వరికోతలు పూర్త యి ధాన్యం కూడా 90 శాతం మేరకు మిల్లులకు వెళ్లిపోయింది. ఇక పరకాల, శాయంపేట, నడికుడ, ఆత్మకూరు, దామెర మండలాల్లో వరికోతలు ముమ్మరంగా నడుస్తున్నాయి. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని ఆరబోసుకున్నారు. ఈ తరుణంలో తుఫాను వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆరబోసిన ధాన్యంతోపాటు కల్లాల్లో ఇటు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. వాటిని మిల్లర్లు తిరస్కరించే అవకాశం ఉండడంతో రైతులు టెన్షన్‌కు గురవుతున్నారు. ఇవే కాకుండా ఇతర పంట ల విషయానికి వస్తే ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో ప్రధాన పంట అయిన మిరప.. పూత కాత దశలో ఉంది. ఈ వర్షం వల్ల కాయ మచ్చ వచ్చి, మిరపకాయలు నాణ్యత దెబ్బతింటుందని రైతులు వాపోతున్నారు. ఇవేకాకుండా ఉద్యానవన పంటలకు సంబంధించి రైతులకు తీరని నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. వర్షం వల్ల నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నేడు కూడా భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో జిల్లా వాసుల్లో మరింత అయోమయం నెలకొంది.

గ్రామాల్లో నేలవాలుతున్న పంటలు

పరకాల/ ఆత్మకూరు/ నడికూడ/ శాయంపేట : గ్రామాల్లో మోస్తారు వర్షాలు కురుస్తుండడంతో చేతికి అందివచ్చిన పంటలు తడుస్తున్నాయి. వరి పొలాలు నేలవాలుతున్నాయి. వర్షంతో నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు. ఆత్మకూరు మండలం చౌళ్లపల్లి, పెద్దాపురం, ఆత్మకూరు గ్రామాల్లో ఎక్కువ మంది రైతులు మిరప తోటలు, కూరగాయాలు తోటలు వేశారు. వర్షంతో ఆకు ముడుత సోకే ప్రమాదముందని భయపడుతున్నారు. శాయంపేట మండలం సూరంపేట, గట్లకానిపర్తి, పత్తిపాక, శాయంపేట, మైలారం, కొప్పుల, జోగంపల్లి, నేరేడుపల్లి, ప్రగతిసింగారం గ్రామాల పరిధిలో వరి పంట నేలవాలింది. పత్తి, మిర్చి కూడా తడిసిపోతున్నదని రైతులు తెలిపారు.

ముసురుతో తడిసిన కాజీపేట..

కాజీపేట : తుఫాన్ కారణంగా ముసురుతో కాజీపేట పట్టణం తడిసిపోయింది. లోతట్టు ప్రాంతాలు చాలా వరకు జలమయంగా మారాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు అప్పుడప్పుడు కురిసిన వర్షంతో వివిధ పనులపై బయటికి ఎవరూ రాలేకపోయారు. దీనికి తోడు ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ఈదురు గాలులు వీచడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మరో రెండు రోజుల పాటు తుఫాన్ ప్రభావం ఉంటుదని వాతావరణ శాఖ హెచ్చరించడంతో పాఠశాలలకు సెలవులు ఇవ్వాలని కోరుతున్నారు.

దామెర : పూజలు చేస్తున్న చైర్మన్ సంపత్-రజిత

కమలాపూర్ : ఉప్పలపల్లిలో..

మహాలింగమయ్య విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

కమలాపూర్, డిసెంబర్ 5 : మండలంలోని ఉప్పలపల్లి గ్రామంలో శ్రీమహాలింగమయ్య స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు మంగళవారం నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పుసాల ప్రకాశం తెలిపారు. ఆలయం వద్ద మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 7న దేవతా లింగ జీర్ణోద్ధారణ పూర్వక నూతన గణేశ, సుబ్రహ్మణ్య, నవగ్రహ, వీరబ్రహ్మేంద్ర, ఆంజనేయ, సాయినాథ, శిలావృషభస్తంభ, శిఖర, ధ్వజ స్తంభం, పార్వతీహిత, అష్టోత్తర శత(108)శివలింగ ప్రతిష్ఠ జరుగుతుందని పేర్కొనారు.

వెంకటాపురంలో..

దామెర : వెంకటాపురంలో శ్రీశివపంచాయతన ఆలయంలో శివలింగ ప్రతిష్ఠాపన పూజలు రెండో రోజు మంగళవారం వైభవంగా జరిగాయి. వేదపండితులు పంచామృతాలతో అభిషేకాలు, రుద్రహోమం నిర్వహించారు. ఆలయ చైర్మన్, సర్పంచ్ పున్నం రజితా సంపత్, అంకూస్, శ్రీనివాస్, సుగుణా సంపత్, సదాశివుడు, కైలాస్, బొనగాని రాజు, పున్నం రమేశ్, బాబురావు, రాజ్‌కుమార్, రజనీకాంత్, బాబురావు, శ్రీధర్, రాజు, నాగరాజు, రమేశ్, ఇజ్జగిరి రాజు, గజ్జల రాజు, దేవేందర్, నర్సయ్య పాల్గొన్నారు.

నేల పరిరక్షణ మనందరి బాధ్యత

- కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న
- ఘనంగా ప్రపంచ మృత్తికా దినోత్సవం

కరీమాబాద్, డిసెంబర్ 5 : నేల పరిరక్షణ మనందరి బాధ్యత అని కేవీవే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న అన్నారు. మంగళవారం మామునూరులోని కృషి విజ్ఞాన కేంద్రంలో నేల పరిరక్షణ దినోత్సవాన్ని(ప్రపంచ మృత్తికా దినోత్సవం) నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ నేల, తేమ, నీరును కాపాడుకోవాలన్నారు. రైతులు ప్రతి విషయంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. డాక్టర్ సౌమ్య, డాక్టర్ రాజు, డాక్టర్ అరుణజ్యోతి పాల్గొన్నారు.

సూరంపేటలో..

శాయంపేట : నేల ఆరోగ్యమే రైతు ఆరోగ్యమని ప్రజ్వల్ ఎఫ్‌పీసీఎల్ పీయూ మేనేజర్ ప్రియాంకారెడ్డి అన్నారు. మండలంలోని సూరంపేటలో ప్రజ్వల్ ఆధ్వర్యంలో ప్రపంచ మృత్తికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. నేల ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రజితా రఘుపతిరెడ్డి, సాంబారెడ్డి, కార్తీక్‌రెడ్డి, రజిత, వసంత, సమ్మక్క, ప్రజ్వల్ సంస్థ క్షేత్ర సిబ్బంది ఎస్కే గౌస్, కుక్కల కల్పన, తరాల తిరుపతి, ఏదుల హిమబిందు, సునీల్ పాల్గొన్నారు.

కరీమాబాద్ : మాట్లాడుతున్న డాక్టర్ రాజన్న

శాయంపేట : మాట్లాడుతున్న ప్రియాంకారెడ్డి

కిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జైపాల్‌కు డాక్టరేట్

హసన్‌పర్తి, డిసెంబర్ 5 : ఎర్రగట్టుగుట్ట సమీపంలోని కిట్స్‌లో ఎంబీఏ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న కటకం జైపాల్‌కు కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి తెలిపారు. జైపాల్ 'ఇంపాక్ట్ ఆఫ్ హ్యూమన్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ ప్రాక్టిసెస్ ఆన్ ఆర్గనైజేషన్ డెవలప్‌మెంట్ ఏ కేస్ స్టడీ ఆఫ్ సెలెక్ట్ పవర్ సెక్టార్ యూనిట్స్ ఇన్ తెలంగాణ' అంశంపై డాక్టర్ ఈ మనోహర్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రొఫెసర్లు కోమల్‌రెడ్డి, సునీత చక్రవర్తి, పీఆర్‌వో ప్రభాకరాచారి, వివిధ విభాగాధిపతులు జైపాల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

9న మండల సర్వసభ్య సమావేశం

భీమదేవరపల్లి, డిసెంబర్ 5: మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 9న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భాస్కర్ తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

హోమం నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులు

వైభవంగా కాలభైరవాష్టమి, కార్తవీర్యార్జున జయంతి

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 5 : హనుమకొండ చౌరస్తాలోని శ్రీమాతా శివశక్తి ఆలయంలో కాలభైరవాష్టమి, కార్తవీర్యార్జున జయంతిని మంగళవారం నిర్వహించారు. అమ్మవారికి, భైరవునికి అభిషేకాలు చేశారు. అలాగే, కార్తవీర్యార్జున నవగ్రహ రుద్ర భైరవ శివకృత్యా ప్రత్యంగిరాదేవి హోమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో శక్తిపీఠం సేవకులు వంగాల శ్రీనివాసచార్యులు, ఆలయ కార్యకర్తలు అశోక్‌కుమార్ వలస, చీకటి రాజు, మార్క సునీల్‌గౌడ్, గంధ్రాతి రాజు, పెందోట చక్రపాణి, తంగళ్లపల్లి మధుకర్‌రావు, అబ్బోజు రాజాచారి, మందాటి వేణుమాధవ్, చిట్టిమళ్ల విజయ్‌కుమార్, శ్రీకోటి భరత్‌కుమార్, మిట్టపల్లి రమేశ్, అజిత్‌శర్మ పాల్గొన్నారు.